


# సప్తపది

చోడవరపు పట్టాభి

జానక్యాః కమలాం మలాంజలి పుటేయాః
పద్మరాగాయితాః ......

ఆ ఆణిముత్యాల మెరుపులేమో గాని, నరుల నోముల పంట సీతారాముల జంటకు చైత్రమాసపు మండుటెండలబాటే మధ్యాహ్నం ముహూర్తాన మంటపాన [illegible] వేస్తున్న కళ్యాణాన్ని చూట్టానికి చేరిన చిన్న పెద్దలందరి మొఖాలమీద చెమటలు మటుకు స్వచ్ఛమైన ముత్యాల్లా మెరుస్తున్నాయి. ముత్తయిదువుల మనస్సులాంటి తెలుపుకు తిరిగిన తలకట్టుతోపాటు చేతి పట్టుజారిన చంకలో పిల్లాణ్ని ఎగదోసుకుంటూ అనుకుంది మనస్సులోనేగదా అవి సుందరమ్మగారు—

"ఏమిటో వాళ్లకు రెప్పలకు పెళ్ళిళ్ళవుతున్నాయి గాని మా రాచిన్న మొఖానికవటంలేదు." ఆ అనుకోవటం మనస్సులోనే అయినా ఒళ్లోకూరుసుకుంటూ అంటిపెట్టుకొని కూర్చుండి వట్టివేళ్ళ విసనికర్రతో విసురుకుంటున్న కామాక్షమ్మ మనసుకు కూడా ఆ ఆలోచనే పాకి పక్కవాళ్ళు విన్నా పరవాలేదన్న ధోరణిలో—

"ఏం సుందరమ్మ పిన్నీ, ఈ జేష్ఠ వైశాఖాల్లోనైనా పెద్దకూతురి పెళ్ళి చేస్తావా? లేకపోతే అప్పడాలు వడియాలు యెండే ఎండలు లేవని వూరుకుంటావా?" అన్నది. ఇట్లాంటి యిరకాటపు ప్రశ్నలకి జవాబు చెప్పనివ్వని ఆండాళమ్మగారు ఎటో చూస్తూ సుందరమ్మకి బదులుగా కామాక్షమ్మకి సమాధానం చెప్పింది. "సుందరమ్మ వదిన చేతిలో పనైతే అల్లుడికి అరిచేతిలో అటుకులు వేయించి పెట్టేది ఆవిడ మాత్రం యేం చేస్తుంది.? తిప్పే వాళ్ళను తిప్పుతూనే వుందామె. ఒక్కటే మొగ్గక పాయె"—అని. "చూడు మీనాక్షమ్మా! ఆ మంట పంపక్క మన పాత హెడ్మాష్టరు గారి పక్కనున్న కుర్రాడెవర్నో ఇంగ్లీషు మాష్టారుగా తీసుకొచ్చారట. ఆ చంటి నన్నాసేం చెబుతాడమ్మా యింగిలీషు? పైగా పెద్ద కలాసులుకిట!"— ఆశ్చర్యంగా అతనివైపు చూస్తూనే అంది ఆండాళమ్మ. సమాధానం చెప్పకుండానే మీనాక్షమ్మ "ఆండాళమ్మగారు! కొంచెం అక్షింతలు అందుకోండి. ఈ పిల్లెవరో నన్ను అటుయిటు బెసకనివ్వటం లేదు"అన్నది. పక్కనేవున్న మునసబు గారి కూతురు చివాల్న లేచి పిల్లాడేడుస్తున్నందువల్ల బైటికొస్తున్న మొగుడు దగ్గర పిల్లాడ్నందుకునేందుకు వంగింది.

అక్షింతలు పంచిపెట్టే చిన్న పూజారిమీద దాదాపు కలయబడ్డంత పనిచేసి ఆండాళమ్మగారు అతను పెట్టినవికాక మరో గుప్పెడు లాక్కుని సగం మీనాక్షమ్మ చేతుల్లో పోసి మిగిలినవి సుందరమ్మ పక్క వదిగి కూర్చున్న ఉమ చేతుల్లో పోస్తూ "మనసారా దణ్ణం పెట్టుకొని చల్లవే పిల్లా. ఆ సీతారాముల దయవల్లైనా మళ్ళీ నీ తలమీంచి యిలాగే తలంబ్రాలు దొర్లుతాయి."

"ఏంటో. నిక్షేపంలాంటి కనుముక్కుతీరు. ఆ అమ్మతల్లి వల్ల అక్కడో మచ్చ అక్కడో మచ్చ వస్తే మటుకేం. అయినా అనుకోటమేగాని ఆ మూడు ముళ్లు పడ్డాక మటుకు యిలా వస్తే పెళ్ళాన్ని వెళ్ళగొట్టు కుంటున్నారా? ఆ ఆలోచనలే లేవమ్మా ఈకాలపు పిల్లలకి.."అంటూ హెడ్మాష్టరి పక్కనున్న చిన్ననవ్వాసివైపు రెప్ప వాల్చకుండా చూసింది వీడేం యింగిలీషు చెబుతాడాన్న సందేహం తీర్చుకోడానికి.

తన్ని గురించి మాట్లాడిన తర్వాత తను మాట్లాడబోతే బావుండదని ఉమ ఆండాళమ్మతో "కుదిరి వస్తే ముందు చెల్లాయి పెళ్ళి చేసేస్తా మనుకుంటున్నామండి" అన్నది చిటికిన వేలుతో చెమటను చిటకరిస్తూ. పదిమందిలోను కంట తడి పెట్టుకుంటోందనుకుందోయేమో సుందరమ్మ "రావే ఉమ్మా! పదిమందిలో ప్రసాదం మవదాశా వచ్చేట్లు లేదు. చద్దన్నాల వేళ

తల్లి కళ్ళనీళ్ళు తుడుస్తూ అంగీకరించింది. తన దగ్గరకు తీసుకొని నడినెత్తిమీద ముద్దు పెట్టుకొన్నది పసిపాపలాగా. తమలపాకులు పుచ్చుకొని చిదానందం కనపడ్డాడు. తమ్ముణ్ణి పిలిచి చెవిలో ఏదో చెప్పింది

సుందరమ్మ చెప్పేటప్పుడు చిదానందం నుదుటి మీద ఒక్కొక్క ముడి సాఫీ అవుతోంది. చెప్పి ముగించంగానే కదల్డానికి వీల్లేకుండా కాళ్ళమీద పడి దణ్ణం పెడుతున్నాడు. అలాగే ఉండనిస్తే కన్నీళ్లతో కాళ్లు కడిగే వాడేమోగాని సుందరమ్మగారు చటుక్కు తమ్ముడి తలనిమిరి తప్పించుకు పోయింది. సంతోషిస్తూ కుంటూ చిదానందం మేనకోడళ్ళనిద్దరినీ తలచుకున్నాడెందుకో

పెండ్లి కుమారుణ్ణి మార్చి కూర్చోపెట్టి మంత్రాలు ఝాడించి చదువుతున్నారు పురోహితులు. తెరసల్లా పట్టమన్నారు. పట్టారు "పెళ్లికుమార్తెని తీసుకురారా" అని గది గుమ్మంలో నిలబడ్డ చిదానందాన్ని కేకేశాడు సుందరమ్మ భర్త. చిదానందం లోపలికి వెళ్ళి మేనకోడల్ని గంపలో మోసుకొచ్చి ఆమె లేచి కూర్చునే అవసరం లేకుండానే నేర్పుగా పీటలమీదికి దింపాడు. "ఒరేయ్ చిదానందం!" అని అరిచాడు సుందరమ్మ భర్త. సుందరమ్మ భర్తతోడమీద పొడిచి గ్రుడ్లెర్ర చేసి చూసింది. పాపం ఆ గృహస్థునోట మాటరాక వెళ్ళాం మొఖంలోకి చూస్తూండిపోయాడు. సుందరమ్మకూడా కళ్ళతో తను తల్లినని, తన బాధలు బాధ్యతలు తనవున్నాయని, తను చేసే పని యొక్క పర్యవసానం ఫలితం తనదేనని చెప్పింది. పాపం ఆయన బుర్రకు పట్టటంలేదు. మనిషి గాలిగా కదిలిపోతున్నాడు. గజగజ కంపించిపోతున్నాడు. పెళ్ళిపీటలమీద అమాయకంగా కూర్చున్న ఉమ తల నిమరలేకపోయాడు కనిపెంచిన తండ్రి!

# సప్తపది

క్రతువు క్రమంగా ముందుకు సాగిపోతోంది. ఆఘట్టం రాంగానే పెళ్ళి కొడుకు తరపు వాళ్ళు పెళ్ళి కొడుకు చేతిలో జీలకర్ర బెల్లం పెట్టారు. పెళ్ళికొడుకు చేయి తెరసల్లా క్రిందుగా అవతలి పక్కకి జాపాడు. రెండు పక్కల పురోహితులు మంత్రాలు మమ్మరంగా చదువుతున్నారు. అతని చెయ్యి జీలకర్ర బెల్లం పెట్టేందుకు పెళ్ళికూతురు శిరస్సుపైకి లేచింది.

అంతే!

"ఆగరా సత్యం!" అన్నకేక పురోహితుల మంత్రాల్ని మంగళ వాద్యపు హోరుని చీల్చుకుంటు వినబడింది. సత్యం చెయ్యి గాలిలోనే నిలిచిపోయింది. ఆ కేకేసిన పెద్దమనిషి వైపు చూశాడతడు ప్రశ్నార్థకంగా.

"మోసం..... దగా..... చిన్నపిల్లని చూపించి పెద్ద పిల్లని కూర్చోబెట్టారు. మాకీపెళ్ళి వద్దూ పెటాకులూ వద్దు. లేవరా సత్యం." అని రొప్పుతూ రంకె లేస్తున్నాడు ఆ పెళ్ళిపెద్ద.

సుందరమ్మ చివాల్నలేచి నుంచొని బ్రతిమాలుతున్నట్లుగా "అయ్యోయ్యో! మా మూగ మొద్దు చేసిన పన్నాయనా. ఈ దద్దమ్మ మతిమాలినవాడు అన్నయ్యగారు. నేను సరిగ్గా గమనించలేదు మీరు మరోలా అనుకోకండి" అంటూ ఉమ జబ్బ పుచ్చుకునిలేపి "ఇంకా పెళ్ళి తక్కువ నీ మొహానికి. ఇంకా సిగ్గులేక కూర్చున్నవే సిగ్గులేక. లోపలకి తగలడు" అంటూ బరబర యీడ్చుకుపోయి సీతను కూర్చోబెట్టి "తంతు జరపండి ముహూర్తం దాటుతోందని" తొందర పెట్టింది సుందరమ్మ.


జరిగిన దానికి నలుగురూ నాల్గురకాలుగా అనుకుంటున్నారు. సుందరమ్మగారు మాత్రం కూరలకొట్లో ఏడుస్తూ కుప్పకూలిన ఉమతో "నేను మటుకు ఏం చెయ్యను? చెయ్యాల్సిన ఒక అఘాయిత్యం తెగించి చేసేశాను. నీకా యోగ్యత లేదు. మూడుముళ్ళూ పడే రాత దేవుడు నీకియ్యలా. ఏడవబోకు. ఏడవడానికి చాలా రోజులున్నాయి. బ్రతుకంతా ఏడుస్తూ ఒకళ్ళకెదురుగా ఒకళ్ళు తిరగాల్సిందే. ఈ రెండ్రోజులు బయటకు రాక" అని తలుపు దగ్గరకేసి వెళ్ళబోయే సుందరమ్మకు తమ్ముడు చిదానందం కనపడ్డాడు. "ఇక్కడేం తారట్లాడుతావు గాని విడిదిలోకి వెళ్ళి విసనికర్రలు వెళ్ళాయేమో చూడు" అని పురమాయించి వెళ్ళింది.

ఉమకి తల్లిమాటలన్నదీ లేదు. తనకు పెళ్లాగిందనిపించేందుకు తల్లి చేసిన సాహసానికి తృప్తి లేదు. మనస్సేలేదు. ఆలోచన అంతకంటే లేదు. ఒళ్ళు తెలియటం లేదు. తెలుస్తున్నదల్లా కళ్ళవెంబడి నీరు కారటం మటుకే. చిదానందం వచ్చాడు. కొత్తుత్సాహంతో? రీయంతో మేనకోడలు కన్పిస్తాడు. కానీ కళ్ళు తెరచి యిదేమీ గమనించలేని స్థితిలో ఉంది ఉమ. ఒకచెయ్యి తన చెక్కిళ్ళను తాకి లాలనగా ఆప్యాయంగా అనురాగంతో అనునయిస్తున్న అనుభూతే లేదు. గది బయట సుందరమ్మ కంఠం వినబడగానే విడిది లోకి పరుగెత్తాడు చిదానందం హడావుడిగా.

వెళ్తున్న చిదానందంకి మంగళసూత్రం కడుతున్న పెళ్ళికొడుకు, జెడవత్తి పట్టుకున్న ఒక ముత్తైదువు కనబడ్డారు. బావ కన్పించనే లేదు. చిదానందంకి "ఆగు" అని పొలికేక పెట్టి పెళ్ళాపిన పెద్దమనిషి దానికి వడ్డశ్రమను తీర్చుకుంటూ కనబడ్డాడు.

ఆయనకో విసనికర్ర యిచ్చి వెళ్ళిపోయాడు మొఖం కూడా చూడకుండా చిదానందం. విసనికర్రందుకొని విసురుకుంటూ విసుగ్గా చూశాడు విసవిసా వెళుతున్న చిదానందంవంక. హాలుదాటి గది తలుపు తోసి లోనికడుగేయబోయాడు చిదానందం. చటుక్కున వెనక్కి తగ్గాడుకూడా. హాల్లో ఎవరో పిల్ల ఏడుపుతో తలుపు తీసిన శబ్దంకూడా వినబడకుండా ఎవరో దంపతులు ఏదో లోకంలో వున్న దృశ్యం చిదానందాన్ని కలిచి వేసింది. అందులో ఆమెకు సుమారు తనకన్నా రెట్టింపు వయస్సు వుండి వుంటుంది. ఉమె యిలా ప్రవర్తిస్తే ... సుకుమ పచ్చలారని ఉమకు ఆశలెలా వుండాలి? వాటికి రూపు కల్గేదెలా? ఎప్పుడు? అతని ఆలోచనలన్ని యిలా వున్నాయి.

చిదానందం అలా ఎంతసేపు కూర్చున్నాడో గాని పెళ్ళి వారందరు భోజనాలు పూర్తిచేసి బెలబెల లాడుతూ మాట్లాడుకుంటున్నారు దాంతో యీ లోకంలోబడి పెళ్ళింటివేపు వెళ్ళాడు. పెళ్ళింట్లో దూరపు బంధువులు భోజనాలు చేసి భుక్తాయాసం తీర్చుకుంటూ దొర్లుతున్నారు. దగ్గర బంధువులు పందిట్లో వంటవాళ్ళ వడ్డనలో భోంచేస్తున్నారు. సరాసరి కూరల గదిలోకి వెళ్ళాడు చిదానందం. తవెళ్ళేటప్పుడు ఎలావుందో యిప్పుడు అలా వున్నది



# డా॥ బి. పి. పాల్

భారత వ్యవసాయ పరిశోధన సమితి (ఐ. సి. ఎ. ఆర్) డైరెక్టర్— జనరల్ డా. బి. పి. పాల్, జీవోత్పత్తి శాస్త్రంలోను (జనెటిక్స్), గోధుమ, బంగాళాదుంప, పొగాకు పంటలలో మేలు రకాలను సృష్టించడం లోను మంచి పేరు ప్రఖ్యాతులు కలవారు. ముఖ్యంగా వీరు సృష్టించిన గోధుమ రకాలు గోధుమ పంట చరిత్రలో మైలు రాలు వంటివి. వాటికి సహజంగా వచ్చే తెగుళ్లను ఎదుర్కోడంలో అపారమైన నిరోధకశక్తి కలవి. వీరు సాధించిన విజయాలని గుర్తించి యిటీవల జపాన్ అకాడమీవారు ఈయన్ని గౌరవ సభ్యులుగా ఎన్నుకున్నారు.



డా. పాల్ 1906 లో పంజాబ్‌లో పుట్టారు. విద్యాభ్యాసం మొదట్లో బర్మాలో జరిగింది. తర్వాత కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ప్రఖ్యాతశాస్త్రవేత్తలు సర్ రౌలండ్ బిఫ్ఫెన్, సర్ ఫ్రాంక్ ఎంగిల్‌డౌ అనే వారి వద్ద పరిశోధనలు జరిపి పి. హెచ్. డి. సంపాయించారు.

1950 నుంచి 1965 వరకు భారత వ్యవసాయ పరిశోధన సంస్థకి (కొత్తఢిల్లీ) డైరెక్టర్‌గా వున్నారు. ఆ సమయంలో ఆ సంస్థ సర్వతోముఖంగా అభివృద్ధి చెందింది. 1950 లో 6 సెక్షన్‌లు మాత్రం వుండేవి. 1965 కి 17 డివిజన్లు తయారయాయి. అంతే గాకుండా డా. పాల్ కృషి మూలంగా పరిశోధనా ఫలితాలను రైతులకి అందు బాటులోకి తేవడానికి అనేక కార్యక్రమాలు అమలులోకి వచ్చాయి. వారు సృష్టించిన గోధుమ రకాలు మన దేశంలో అన్ని చోట్ల వాడుకలో వున్నాయి.

వీరి గ్రంథాలు, వ్యాసాలు 150 కి పైనే వుంటాయి. డా. పాల్‌కి గులాబీలు పెంపకంలో ఆసక్తి ఎక్కువ. వీరి దగ్గిర 500 గులాబీ రకా లున్నాయి. "భారతదేశంలో గులాబీలు" అనే గ్రంథాన్ని కూడా ప్రచురించారు.

1944 లో భారత ప్రభుత్వం చైనా పంపిన వ్యవసాయ కమీషన్‌లో డా. పాల్ సభ్యులు. 1949 లో ఆస్ట్రేలియా దర్శించిన భారత ప్రతినిధి వర్గంలో సభ్యులు. 1954 లో పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ వృక్ష శాస్త్ర కాంగ్రెస్‌కి వెళ్ళిన భారత ప్రతినిధి వర్గానికి నాయకులు. రెండు సంవత్సరాల క్రితం అమెరికాలో పర్యటించి అక్కడి వ్యవసాయ పద్ధతుల్ని పరిశీలించారు. క్రిందటి ఆగష్టులో జపాన్‌లో జరిగిన 12 వ అంతర్జాతీయ జీవోత్పత్తి శాస్త్ర మహాసభకి ఉపాధ్యక్షులుగా పని చేసారు. ఫిలిప్పైన్స్‌లోని అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ ధర్మకర్తల సంఘంలో సభ్యులు. యింకా ఈయనకి అనేక సన్మానాలు లభించాయి. ఈ సంవత్సరం "పద్మభూషణ" కూడా వచ్చింది.

ఇండియన్ సొసైటీ ఆఫ్ జనెటిక్స్‌ను స్థాపించడానికి వీరు మూల పురుషులు. ఆ సంస్థవారు ప్రచురించే పత్రికకి మొదటి నుంచీ ఈయనే సంపాదకులు.

—డా॥ ఆర్.ఎల్.ఎన్.శాస్త్రి

## సప్తపది

ఉమ. చిదానందం అనుమానంగా, ఆదుర్దాగా ఆమెని చూశాడు. శ్వాస చూశాడు. తృప్తిగా నిట్టూర్చాడు. పురోహితులు పెట్టిన పళ్లెం గది మూలగ పెట్టివుంది. అతని దృష్టి అందులో వస్తువుల మీద పడింది.

అక్షింతలు..... కొబ్బరిచిప్పలు......వక్కలు... తమలపాకులు......ఖర్జూరపు కాయలు...... పసుపుకొమ్ములు. అక్కడాగింది చిదానందం పూగ బుర్ర. ఏదో గుర్తుకు తెచ్చుకొన్నాడు. అక్కయ్య మంగళసూత్రం విరిగిపోతే కంసాలిదగ్గర్నించి వచ్చే లోపల పసుపుదారానికి పసుపు కొమ్ము కట్టుకొని మెడలో వేసుకొన్నది. దాచినదారం పోగులు పోసి పెద్దదైన కళ్ళతో బాగా వూరిన కొమ్మొక్కటి ఏరి ముడివేసి మేనకోడలు మెడలో కట్టాడు.

ఒకటి.... రెండు.....మూడు.... మనసుతో లెక్క పెట్టుకొంటూ.

ఉమని చూశాడు.

ఆకళ్ళల్లో జిలుగు వెలుగులో ఆమె ముఖంలో మచ్చలేవీ అతనికి కనపడటంలా.

చిదానందం చేతుల్తో చెక్కిళ్లు తాకపోయాడు, మళ్ళీ ఎందుకో వెనక్కి తగ్గాడు. తలుపు దగ్గరకు వేసి బయటకు వెళ్ళాడు.

ఉమ పడుకొని ఉండగానే అమ్మలక్కలు రణగొణధ్వనితో కూరల గదిలోకి వచ్చారు. అందులో ఒకామె తల్లిని "సుందరమ్మ నిన్న మొత్తానికి అసాధ్యురాలే. పెద్దదాని పెళ్లీను వెంటించింది మూడుముళ్లూ"అని వెటకారంగా అన్నది. సుందరమ్మ "ఆగండి. మీా నవ్వులూ మీారూను. దాని బతుకే వేళాకోళమై పోయింది. ఏమే వుమీా! ఎవడిచేత కట్టించుకొన్నావే ఆ పసుపు కొమ్ము? అంటితో అయిపోయిందను కొన్నారా సంబరం. పో పో లే మోహం కడుక్కొని ఆకొమ్మవతల పారెయ్" అని రుసరుస వెళ్లింది ఉమ నీరసంగా తల్లి వెనక నడుస్తూ మెడలో తడివి చూసు కొన్నది, మెడలోని పసుపుతాళి.

ఎవరు ఎప్పుడు కట్టింది తనకి తెలియదు. తెలియనక్కర్లేదేమో గూడా. మనస్సంతా అయోమయంగా వుంది. దొడ్లోకి నూతి దగ్గరకు వెళ్ళింది. తల్లి చెప్పినట్టు మోహమే కాదు. ఒళ్ళంతా అసలు ఒళ్లేమిటి ప్రతుకంతా కడగటానికి కావాల్సినంత నీరుంది బావిలో. ఒకకాలు ఎత్తినూతిపైనే వేసి రెండోకాలు కూడా ఎత్తబోయింది. ఎక్కడి నుంచి వచ్చాడో చిదానందం రెక్కలు పట్టుకొని వచ్చివాలాడు. రెండు భుజాలు పుచ్చుకొని క్రిందికి దింపాడు ఆమె నిరాకరించినా దొడ్లోవున్న పాత పూరింట్లోకి నడిపించుకెళ్లాడు, ఉమ జీవితం మీాద తన అధికారం వున్నట్టు.


పనికిరాక పారెయ్యలేక పూరింట్లో వేసిన పాత మంచం మీాద కూర్చోబెట్టాడు. చిదానందం పక్కనున్న పాతనాగలి దుంపమీాద కూర్చున్నాడు. పసుపు కొమ్ము చూపించాడు. నేనే కట్టానని కొంచ్చ

చేశాడు. కళ్ళల్లోకి కళ్ళతో చూసి గతాన్ని మరచి పొమ్మని, తనమోడు జీవితానికి వా మృగస్నేహం చిరకాలం వుంటుందని చెప్పాడు చిదానందం. ఉమకై సానుభూతి, మమకారం మేనమామతో పెరిగి ఈ రూపు తీసుకున్నాయనుకుంది. ఉమకు సంతోషంలో కాళ్ళమీద పడాలో కౌగిలించుకోవాలో తెలియక తలపుల బరువాపలేక తల అతని భుజం మీద వాల్చింది. ఇన్నాళ్ళికి అలాంటి ఆసరా దొరక డంతో కళ్ళుకూడా మూతబడ్డాయి. చిదానందం చేతివ్రేళ్ళ స్పర్శతో ఉమ శరీరమంతా రక్తమై పొంగుతోంది.

ఆ తన్మయతలో, ఆ ఉద్రిక్తతలో ఆ అను భూతిలో తెలిసీతెలియని స్థితిలో ఎంతసేపున్నారో గాని, సుందరమ్మగారి కంచుకంఠం "ఒసేయ్ ఉమా! ఒరేయ్ ముండాకొడా!" అని పిలవగానే యిద్దరూ లేచి విడివిడిగా నుంచున్నారు. నోరూ వాయి లేని నాడవని దిక్కులేని లక్కపిడతవని చేరదీసి ముద్దపడేసి బట్టిచ్చిబతు కనిస్తుంటే నువు చేసే వుపకారం యిదేట్రా! ఇలా ఎన్నాళ్ళబట్టి సాగిస్తున్నారు? ఈ రాతకిలోడు దానవేదైనా అయితే నేనో మీ బావ ఏ నుయ్యో గొయ్యో చూసుకోవాల్సిందే. బయటకు నడు ఒక్క క్షణం వుండొద్దు" అని సుందరమ్మ చడామడా తిట్టిపోయడంతో చిదానందం కన్నీరు కారుస్తూ బయటకు నడచివెళ్ళి పోయాడు ఉమ ముఖం చూడకుండా వెళ్ళింది సుందరమ్మ.

చెరువు గట్టున వెళుతున్న చిదానందాన్ని వెనక్కి పిలిచాయి వూళ్ళో కేకలు బొబ్బలూ. వెనక్కి చూశాడు. అప్పగారింట్లో మంటలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అంతే గాల్లో తేలి పొగల్లో వాలాడు. ఇంటిల్లిపాది దొడ్లో వున్నారు వూరిజనం కడవపోత పోస్తున్నారు. మంటలు సడికొప్పు తొక్కాయి. సెగలు పొగలు జనాన్ని దరిదాపులకి రానివ్వడంలేదు. తలమీద నీళ్ళు గుమ్మరించుకొని ఒక్క ఉదుటున తాటాకుమీద పడ్డాడు. లోపల గడియ వేసుంది. జనాన్ని కొత్తింటి దాకా నెట్టే వాళ్ళీ నీళ్ళు గుమ్మరించుకొని ఎరుగువ వెళ్ళి తలుపును భుజంతో గుద్దాడు. కాని తనకావల్సింది కావల్సిన స్థితిలో లేదు. ఉమ శరీరం కాలి బొగ్గై వుంది. ఆ ముద్దనే చేతులమీద వేసుకొన్నాడు జనం వద్దకు చేరుద్దామనుకున్నాడు తన ఉమని! అగ్నిహోత్రుడు హాహాకారంతో సాగిస్తున్నాడు విలయతాండవం ఉమలో వూపిరి వుంది చిదానందంలో ఆశ వుంది. సెగని వేడిని లెక్క చెయ్యకుండా నడుస్తున్నాడు.

మూడు .... నాలుగు...... ఐదడుగులు వేశాడు ఆరడుగులు వేశాడు. ఏడడుగు అడుగుపూర్తి చేశాడు. అంతే. వెయ్యి నాలుకలతో విరుచుకు పడింది ఎడ కొప్పుమీద దూలం యిరువురిమీద కాలుతూనే దాని బరువుతో జీవితపు బరువు తేలికైంది. దాని వేడిలో వారి శ్వాసల వేడి వెలవెలబోయి మానేసింది. ఉమా చిదానందంల జీవితాల్లో సంతోషపడంగా ఆరపార్చిన సప్తపదయాత్ర ఆ విధంగా ముగిసింది ..



ఏజంట్లు: ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
బకింగ్‌హాం పేట, విజయవాడ—2.

